తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శుక్రవారం,03.05.2024 పేజీలు : 08
Follow :

# పోలీసులు కస్టడీకి బుల్డోజర్ నిందితులు

**కరీంనగర్ బ్యూరో, మే 02 (జనం సాక్షి) :** నఖిలీ ధ్రువ పత్రాలు సృష్టించడమే గాక, అక్రమంగా ఇంట్లోకి చొరబడి పలు ఇల్లు కూల్చడమే గాక, ప్రజలను భయ భ్రాంతులను గురి చేసారని బాధితుడు, కరీంనగర్ ఆదర్శ నగర్ కు చెందిన మొహమ్మద్ లతీఫ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గత నెల 23 వ తేదీన నమోదు చేసిన కేసులో ఐదుగురైన బారాజు రత్నాకర్ రెడ్డి, (తండ్రి సంజీవ్ రెడ్డి) విద్యానగర్, చందా శంకర్ రావు (తండ్రి; భూమయ్య) సాయి నగర్ ,బకిట్ సాయి ( తండ్రి శ్రీనివాస్ ) రేకుర్తి, పిట్టల మధు (తండ్రి కొండగట్టు స్వామి) జ్యోతి నగర్, షాహిద్ ఖాన్, ముఖరాంపుర లను అరెస్ట్ చేసి కరీంనగర్ రూరల్ పోలీసులు రిమాండ్ కు తరలించిన విషయం విధితమే. కాగా కేసుకు సంబందించిన మరింత కీలక సమాచారం సేకరించేందుకు నలుగురు నిందితులని కోర్టు అనుమతి ద్వారా గురువారం రోజు ఉదయం 10.30 గంటల నుండి శుక్రవారం ఉదయం 10.30 గంటల వరకు కొత్తపల్లి పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. కస్టడీకి తీసుకున్న నలుగురు నిందితులను విచారణతో పాటు ఇళ్లల్లో సోదాలు నిర్వహించి పలు కీలక డాక్యుమెంట్లను స్వాదీన పరుచుకున్నరని రూరల్ ఇన్స్పెక్టర్ ఎ. ప్రదీప్ కుమార్ తెలిపారు.

**నలుగురు భూ ఆక్రమణ నిందితులు అరెస్టు**

నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి వాటినే నిజమైనవిగా



చూపించి ఇంటిస్థలాన్ని కాజేయడమే గాక విక్రయదారులను బెదిరింపులకు గురిచేసి డబ్బు దోపిడీకి పాల్పడినందుకు గాను, బాధితుడు కరీంనగర్ బ్యాంకు కాలనీ కి చెందిన దొమ్మటి యుగందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు 18 వ డివిజన్ కార్పొరేటర్ సుదగోని మాధవి తో పాటు ఆమె భర్త కృష్ణ గౌడ్, కొత్త జైపాల్ రెడ్డి లతో పాటు మున్సిపల్ ఆర్ ఐ/ సీనియర్ అసిస్టెంట్ జంకే శ్రీకాంత్ , మున్సిపల్ బిల్ కలెక్టర్ కొత్తపల్లి రాజు తో సహా మొత్తం 12 మంది పై కొత్తపల్లి పోలీసుస్టేషన్ లో కేసు నమోదు కాగా, అందులో నలుగురైన ఎ6. మొహమ్మద్ ఫిరోజ్ ఖాన్ , రేకుర్తి ఎ7 కాంపెల్లి రామాంజనేయులు గట్టుబుత్కూరు ఎ9 జంకే శ్రీకాంత్ (మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ / ఆర్ ఐ ) విద్యానగర్, ఎ10. కొత్తపల్లి రాజు, సీతారాంపూర్ లను

మిగతా 2లో..

# వివేక్‌కు,రాజ్‌ఠాకూర్‌కు సింగరేణి చరిత్ర ఏం తెలుసు..

మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్..

**గోదావరిఖని, మే 2, (జనంసాక్షి) :**

పేరు ఉన్న నాయకులు వివేక్‌వెంకటస్వామి అని కొప్పుల ఈశ్వర్ విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన బస్సు యాత్రకు వస్తున్న విశేష ఆదరణ చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ పార్టీ కుట్రపూరితంగా ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేసిందని బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ఈ సందర్భంగా గోదావరిఖని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తో కలసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ చేపట్టిన బస్సు యాత్రను మాత్రమే ఆపగలుగుతారు కానీ ప్రజల్లో మీపై ఉన్న వ్యతిరేకతను ఎలా ఆపుతారని ప్రశ్నించారు. కేసీఆర్ బస్సు యాత్రను అడ్డుకోవడానికి చేసిన చర్యను ఆయన తీవ్రంగా ఖండించారు. చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ అన్ని అబద్ధాలు మాట్లాడుతున్నారని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలకు వివేక్ వెంకటస్వామి చేసింది ఏమీ లేదన్నారు. మీకు ఉన్నది చలో చలో పేరు మాత్రమే అని మక్కాన్ సింగ్ లాంటి వారు మాట్లాడితే ప్రజలు నవ్వుకుంటున్నారని విమర్శించారు. అసలు వివేక్‌కు రాజ్‌ఠాగూర్‌కు సింగరేణి చరిత్ర తెలుసా అని ప్రశ్నిం



చారు. సినిమా మాదిరిగా డైలాగ్స్ కొడుతున్నారని పేర్కొన్నారు. గాలి మాటలు మాట్లాడి కార్మికులను ప్రజలను తప్పుదోవ పట్టిస్తే నమ్మే పరిస్థితిలో ఎవరూ లేరని తెలిపారు. కార్మికుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదే అని అన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించే కార్పొరేట్ నాయకులకు ప్రజా సమస్యలు ఎలా తెలుస్తాయని అన్నారు. సింగరేణి కార్మికుల కోసం ప్రజా సమస్యలపై కొట్లాడి జైలుకు వెళ్లిన చరిత్ర నాది అని, పార్టీలు మారే చరిత్ర మీది అని ఎద్దేవ చేశారు. ఒకే ఇంట్లో మూడు రిజర్వేషన్లు ఎలా వాడుకుంటారని ప్రశ్నించారు. సింగరేణి కార్మికుల కోసం ఎన్నో పోరాటాలు చేసి నిరాహార దీక్షలు చేసి జైలుకు వెళ్లానని కార్మికుల కోసం మీరు ఏం పోరాటాలు చేశారో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో చర్చకు సిద్ధమ అని ప్రశ్నించారు. నాపై ఆరోపణలు చేస్తే సూర్యుడిపై ఉమ్మివేసినట్లే అన్నారు. అసలు కరోనా సమయంలో

మిగతా 2లో..



# పర్యాటక కేంద్రంగా రామగిరి ఖిల్లా

**ఎన్నికల కోడ్ రాకముందే ప్రతిపాదనలు పంపాం**

**రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు**

**రామగిరి, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో రామగిరిఖిల్లా సమీపంలో ఉపాధిహామీ కూలీలతో ముఖాముఖి కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి వంశీకృష్ణతో కలసి ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ .. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఉపాధి హామీ పనిదినాల పెంపుతో పాటు వేతనాల పెంపుదల చేస్తామని హామీ ఇచ్చారు. ఉపాధి కూలీలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఇంటి స్థలం ఉండి ఇల్లు లేని వారికి మొదటి దఫాలో ఇల్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఏమైనా సమస్యల ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని అన్నారు. గడ్డం వంశీకృష్ణ కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. పెద్దపల్లి

మిగతా 2లో..

# నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వహణ

**సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్**

**పెద్దపల్లి,మే 02(జనంసాక్షి) :** లోక్ సభ ఎన్నికల విధులను ప్రతి ఒక్కరు నిష్పక్షపాతంగా నిర్వహించాలని, పోటీ చేస్తున్న ప్రతి అభ్యర్థిని ఒకే తరహాలో చూడాలని సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్ అన్నారు. గురువారం న్యూ ఢిల్లీ నుంచి సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, సన్నద్ధతపై నిర్వహించిన వీడియో సమావేశంలో హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసిపాల్గొనగా, పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ శ్రీనివాస్, పెద్దపల్లి ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా, వ్యయ పరిశీలకులు సమీర్ నైరంతర్యా లతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్ మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికల సమయంలో పారదర్శకంగా విధులు నిర్వహించాలని, అందరినీ సమానంగా చూడాలని ఎవరి పట్ల పక్షపాతంతో వ్యవహరించడం చేయవద్దని తెలిపారు. ఎన్నికల విధులు భారత ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం



పక్కాగా జరగాలని, ఎక్కడా ఏచిన్న పొరపాటు రాకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పోటీలో ఎక్కువ మంది అభ్యర్థులు ఉన్న నియోజకవర్గాలకు అదనపు బ్యాలెట్ యూనిట్లు చేరుకున్నాయని, ఈవిఎం బ్యాలెట్ యూనిట్ల ఎఫ్.ఎల్.సి, ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించాలని, హెూమ్ ఓటింగ్

మిగతా 2లో..

# చేసిన పనికి పైసలు వస్తలేవు

**టెక్నికల్ అసిస్టెంట్ పర్యవేక్షణ లోపంతోనే సమస్య**

**వారంలో ఒకసారి కూడా తనిఖీకి రాని టిఏ**

**చేసిన పనికి పైసలు ఇవ్వకపోగా పనిచేస్తాలేరంటు నిందలు మోపుతున్న అధికారులు**

**చందుర్తి(జనంసాక్షి):** తాము చేసిన పనికి పైసలు వస్తలేవని ఉపాది హామి కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా మండల పరిధిలోని రాశుల గుట్ట, వెంకయ గుండు బోరు అవరణలో ఉపాధిహామీ పథకంలో భాగంగా ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం ఏపివో, పంచాయితీ కార్యదర్శి తనిఖీ చేయగా కూలీలు చేస్తున్న పనికి సంతృప్తి చెందారు కానీ కొంత ఆలస్యంగా వచ్చిన టెక్నికల్

మిగతా 2లో..





## బీజేపీకే ఓటేయండి

**కోనరావుపేట(జనంసాక్షి):**మండలంలోని కనగర్తి గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు నాయకులు బిజెపి పథకాలను వివరించుతూ ఆ పార్టీకి ఓటేయమని కోరారు. కార్యక్రమంలో గోపాడి సురేందర్ రావు, అంబాజీ లక్ష్మీనారాయణ, జిన్నా అనిల్ గ్రామ బిజెపి కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు ఇందులో భాగంగా వారికి మజ్జిగ అందించారు.

### ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్‌కు సన్మానం..



**గోదావరిఖని, మే 2, (జనంసాక్షి) :**
రామగుండం ఎల్ఐసీ బ్రాంచ్ మేనేజర్ నందిగాం శ్రీనివాస్‌రావు, ఏబీఎం నాగేంద్రకుమార్, ఏఓ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆఫీసర్స్, ఏజెంట్లను కలిసి చేతి గుర్తుపై ఓటు వేసి గడ్డం వంశీకృష్ణను భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ కోరారు.ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ ఆఫీసర్స్, ఏజెంట్లు మే 13 జరగబోయే పెద్దపెల్లి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దివంగత నేత స్వర్గీయ కాకా వెంకటస్వామి మనుమడు గడ్డం వంశీకృష్ణని చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.సింగరేణిని, రైల్వే సంస్థను, ఎల్ఐసీ సంస్థను బిజెపి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేస్తుందని అన్నారు .కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ పథకాల్లో 5 ఐదు పథకాలు అమ్మలోకి వచ్చాయని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత మరిన్ని పతకలతో పాటు ఈ ప్రాంత అభివృద్ధి కొరకు అనేక సంక్షేమ పథకాలు తీసుకొస్తామని అన్నారు. కార్పొరేటర్స్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### గని బాటపట్టిన ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్..

గోదావరిఖని(జనంసాక్షి) :గని బాటపట్టారు మక్కాన్ సింగ్ బాయిబాట భాగంగా ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షులు సదానందం అధ్యక్షతన కార్మికులతో గేట్‌మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ కార్మికులతో మాట్లాడుతూ ముఖ్యంగా కార్మికుల సొంత ఇంటి కల నెరవేరుస్తామన్నారు.కార్మికునికి సంబంధించిన పెర్క్‌పై విధించే ఇన్‌కం టాక్స్ రద్దు చేయిస్తామన్నారు.అలాగే ఈ ప్రాంత అభివృద్ధి కోసం..కార్మికుల అభివృద్ధి..సంక్షేమం కోసం..పెద్దపెల్లి ఎంపీగా గడ్డం వంశీకృష్ణను భారీ మెజారిటీతో గెలిపించు కోవాలన్నారు.



కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంతల రాజేష్, తిప్పారపు శ్రీనివాస్, మహంకాళి స్వామి, కాల్వ లింగస్వామి, ఐఎన్‌టీయూసీ నాయకులు బాలయ్య, గడ్డం కృష్ణ, ఎట్టం కృష్ణ, దేవులపల్లి రాజేం దర్, మల్లికార్జున్, జనగామ స్వప్న, బాలయ్య, రాజేశం, జనగామ శ్రీనివాస్‌గౌడ్, నీరటి సాగర్, బూర జగన్, గుండేటి శ్రీనివాస్, ఎల్.ఆంజనేయులు, తాటికొండ అంజయ్య, సాయికృష్ణ ,కత్రోజు మోహన్, మండ రమేష్, పుట్ట రమేష్, ఫిరోజ్, పి.అశోక్‌కుమార్,ఏ.కృష్ణ, తదితర నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

# దళం ...గళం...కదిలింది వినోదన్న బలగం

**- కరీంనగర్ టవర్ సర్కిల్ లో హోరెత్తిన బోయినపల్లి వినోద్ కుమార్ ఇంటింటా ప్రచారం.**
**- జనహృదయ నేతకు అపూర్వ స్వాగతం పలికి, శాలువాలతో సన్మానించిన ప్రజలు.**
**- స్మార్ట్ సిటీ తెచ్చారు మీకే ఓటు వేస్తాం సారూ అంటూ అభయమిచ్చిన ప్రజలు.**



**కరీంనగర్ బ్యూరో, మే 02 (జనం సాక్షి) :**
కరీంనగర్ టవర్ సర్కిల్ ఏరియా లో గురువారం రాత్రి కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రజలు బోయినపల్లి వినోద్ కుమార్ కి బ్రహ్మరథం పట్టారు. శాలువాలతో సన్మానిస్తూ కరీంనగర్ కు స్మార్ట్ సిటీ తెచ్చారు. ఈ సారి మీరే గెలవాలని కారే రావాలి సారూ అంటూ అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో మేయర్ సునీల్ రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి.రామకృష్ణ రావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ పౌరసఫరాల శాఖ కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవిందర్ సింగ్, కార్పొరేటర్లు సోనూ సింగ్, వంగల శ్రీదేవి పవన్ కుమార్, మాజీ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ అక్బర్ హుస్సేన్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనీల్ గౌడ్, వీర్ల వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేని అక్రమ వాటర్ పార్క్‌ను తొలగిస్తాం

**- వరుస కథనాలతో మండల ఎంపీఓ పరిశీలన**

ఆర్మూర్,మే 2 (జనం సాక్షి):డిటిసిపి పూర్తి అనుమతి లేకుండానే వాటర్ వరల్డ్ ను ప్రారంభించడంతో జక్రన్ పల్లి మండల పంచాయతీ అధికారి, గ్రామపంచాయతీ కార్యదర్శి తో కలిసి గురువారం పరిశీలించారు.జక్రాన్ పల్లి మండలం బ్రాహ్మణపల్లి శివారు నేషనల్ హైవే పక్కన గల సర్వేనెంబర్ 137/2 లో ఒక ఎకరం గుంటల స్థలంలో అక్రమ నిర్మాణం చేసినట్లు తెలిపారు.డిటిసిపి అనుమతికి సంబంధించిన గ్రామ టానిష్ మ్యాపు, ఈసీ, ఎంఆర్ఓ పొజిషన్ సర్టిఫికెట్ లేకుండానే పూర్తి నిర్మాణం జరిపి ప్రారంభించినట్లు ఎంపీఓ యూసుఫ్ ఖాన్ చెప్పారు. పూర్తి అనుమతులు రాకుండానే పనులు మొదలుపెట్టి పూర్తిగా అక్రమ నిర్మాణన్ని తొలగించి కూల్చివేతకు పై అధికారులకు తెలుపుతామన్నారు.

**నిద్రమత్తులో పంచాయతీ కార్యదర్శి.**



గ్రామ పంచాయతీకి ఆదాయాన్ని సమకూర్చాల్సిన గ్రామ కార్యదర్శి సంవత్సరకాలం పాటుగా ఏమరపాటుగా వ్యవహరించడం పట్ల ప్రాంత ప్రజలకు పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి.అంతటి భారీ నిర్మాణం మొదలవుతున్నప్పుడే పనులను నిలిపివేయాల్సింది.లేదా నోటీసులు జారీ చేయాలి. అక్రమ నిర్మాణం కొనసాగుతుంటే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలి. ఇదేమి తనకు పట్టనట్లు మౌనం వహించారు. నోటీసులను నిర్వాకుడికి పంపిం చడం తప్ప నిర్మాణాన్ని ఆపేలా ఉన్నతాధికారులకు తెలియ జేయకపోవడం గమనార్హం. వాటర్ పార్క్ నిలిపి వేయాలంటూ హుటాహుటిన సదరు నిర్వాహకుడికి నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకున్నాడు.

## బిఆర్ఎస్ నాయకులు ముమ్మరంగా ఎన్నికల ప్రచారం

శంకరపట్నం,మే02(జనం సాక్షి):
కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గంలోని, శంకరపట్నం మండలం నువ్వ గల అన్ని గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ తాజా మాజీ సర్పంచులు పార్టీ నాయకులు శ్రేణులు ముమ్మరంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. పార్టీ మండల అధ్యక్షుడు గంట మహిపాల్ ఆధ్వర్యంలో మండలములోని తాజా మాజీ సర్పంచులు పార్టీ శ్రేణులు గడపగడపకు కలియ తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో పార్లమెంటు సభ్యునిగా గెలిపించి పార్లమెంటుకు పంపించాలని కోరారు వినోద్ కుమార్ గెలుపుతో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని గతంలో ఎంపీగా వినోద్ కుమార్ కరీంనగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచాడని మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల తాజా మాజీ సర్పంచులు గోపు విజయకుమార్ రెడ్డి, కొంద్ర రాజయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఇసుక బహిరంగ వేలం

ముత్తారం( జనంసాక్షి )ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామ శివారులో అక్రమంగా, ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న ఇసుకను స్వాధీన పరుచుకొని తాడిచెర్లకు వెళ్లే బ్రిడ్జ్ వద్ద నిల్వ ఉంచడం జరిగిందని, స్వాధీన పరుచుకున్న ఈ ఇసుకకు బహిరంగ వేలం నిర్వహించ డం జరుగుతుందని వేలం అధికారి, ముత్తారం మండల గిర్దవార్ 2 ఒక ప్రకటన తెలిపారు. 60 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుక ఉందని,దీని విలువ 1, ఈ నెల 4న ఉదయం 11.30గంలకు ముత్తారం తహాశీల్దార్ కార్యాలయంలో ఈ బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని, అసక్తి, అర్హత గలిగిన వారు పాల్గొనాల ని అయన సూచించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన డీసీవో

కమాన్ పూర్, (జనంసాక్షి ) : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం జిల్లా సహకార అధికారి శ్రీమాల తనిఖీ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో కొనుగోలుకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీసీవో శ్రీమాల మాట్లాడుతూ.. జిల్లాలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో 72 వేల మెట్రిక్, డీఆర్డీవో ఆధ్వర్యంలో 18 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ధాన్యం సేకరణలో ఏలాంటి ఇబ్బందులు లేవని రైతులకు వారం రోజుల్లో బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమవుతున్నాయని తెలిపారు. డీసీవో వెంట కమాన్పూర్ పీఏసీఎస్ కార్యదర్శి తిమ్మరాజు సంతోష్ కుమార్ ఉన్నారు.

## పోలీసులు కస్టడీ లో బుల్డోజర్ నిందితులు

అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించిన విషయం తెలిసిందే, కాగా కేసుకు సంబందించిన మరింత కీలక సమాచారం సేకరించేందుకు నలుగురు నిందితులని కోర్టు అనుమతి ద్వారా గురువారం రోజు ఉదయం 10.30 గంటల నుండి శుక్రవారం ఉదయం 10.30 గంటల వరకు కొత్తపల్లి పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. కస్టడీకి తీసుకున్న నలుగురు నిందితులను విచారణతో పాటు ఇళ్లల్లో సోదాలు నిర్వహించి పలు కీలక డాక్యుమెంట్లను స్వాదీన పరుచుకున్నారని రూరల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## చేసిన పనికి పైసలు వస్తలేవు

అసిస్టెంట్ పనులు సరిగా చేయడం జరగడం లేదని అనడంతో ఆగ్రహానికి లోనైన కూలిలు సదరు టెక్నికల్ అసిస్టెంట్ వారంలో ఒకసారి కూడా పనినీ పర్యవేక్షించకపోగ తిరిగి కూలీలే పని చేయలేదని అనడం సబబు కాదని టెక్నికల్ అసిస్టెంట్ పై వాగ్వివాదానికి దిగారు. తనకు నచ్చిన మేటిలు చెప్పిన రీతిగా హాజర్లు వేస్తున్నారని తద్వారా సరిగ్గా పనిచేసిన కూలీలకు వేతనం పడడం లేదని, కూలీల పట్ల ఆ అధికారి దురుసుగా కూడ ప్రవర్తిస్తున్నారని కావున తమ గ్రామానికీ వేరే టెక్నికల్ అసిస్టెంట్ ను కేటాయించాలని కూలీలు కోరుతున్నారు.
పని కల్పించిన మొదటి రెండు వారాలు సాంకేతిక కారణాల వల్ల కొంత వేతనం తక్కువ పడింది నిజమేనని దానిని పునరుద్ధరిస్తాం. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరువృతం కాకుండా చూసుకుంటాం.
**- ఏపివో రాజయ్య**

### పర్యాటక కేంద్రంగా రామగిరి ఖిల్లా

పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ..ప్రధాని నరేంద్ర మోడీ 10 సంవత్సరాలుగా ఉపాధి హామీ పథకం కింద నిధులు తగ్గించాడు తప్ప కనీసం పని దినాలు కూడా పెంచలేదు.అందరి ఆశీర్వాదంతో నన్ను గెలిపించాలని ప్రజలని కోరారు.

### నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వహణ

ప్రక్రియను నిబంధనల ప్రకారం మే 8 నాటికి పూర్తి చేయాలని, హోమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల వివరాలను పోటీలో ఉన్న అభ్యర్థులకు తెలియజేయాలని ఆయన సూచించారు డి.సి.పి. ఎం. చేతన, డి.టి. ప్రవీణ్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

**వివేక్‌కు,రాజ్‌ఠాకూర్‌కు**
**సింగరేణి చరిత్ర ఏం తెలుసు..**

వివేక్ వెంకటస్వామి ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. సింగరేణి కార్మికుల కోసం ఉద్యమం చేసి ఇన్కమ్ టాక్స్ వేజ్ బోర్డు తదితర వాటిని అమలు చేశామన్నారు. గత ప్రభుత్వాలయంలో పోగొట్టిన సింగరేణి డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్ధరించి ఎంతోమంది యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత కేసిఆర్ గారి పేర్కొన్నారు. సింగరేణి కార్మికుల కోసం మీరు ఏం పోరాటాలు చేశారో.. నేను ఏం పోరాటాలు చేశాను గోదావరిఖని చౌరస్తాలో చర్చకు సిద్ధమ అని సవాల్ విసిరారు. మీ తండ్రి కేంద్ర మంత్రిగా పనిచేసినప్పుడు అంతర్గం సిమ్మింగ్ మిల్లును ఎందుకు ప్రారంభించ లేక పోయారన్నారు. కష్టంతో కూడుకున్నవాళ్లే సింగరేణి ఉద్యోగం చేస్తారన్నారు. అసలు కష్టమంటే ఏంటో వివేక్, రాజ్ ఠాకూర్ కు తెలుసా అని ప్రశ్నించారు. సింగరేణి కార్మికులకు 5వ వేజ్ బోర్డును అమలు చేయాలని 6 రోజులు సింగరేణి జిఎం ఆఫీస్ ముందు నిరాహారదీక్ష చేపట్టానన్నారు. తెలంగాణ ఉద్యమంలో సింగరేణి కార్మికుల పాత్ర ఎంతో కీలకమని వారికి ఉద్యమ సమయంలో వేతనాలు ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ దే అని అన్నారు. గతంలో లాభాల వాట 18 శాతం ఉంటే దానిని 30% పెంచామన్నారు. సింగరేణి కార్మికుల కోసం ఉచిత కరెంటుతో పాటు మహిళలకు ఉద్యోగ అవకాశాలను సింగరేణిలో కల్పించామన్నారు. దీంతోపాటు కాంట్రాక్ట్ కార్మికుల ఉద్యోగ భద్రత, జీత భత్యాలు తదితర సమస్యలపై పోరాటం చేస్తామన్నారు.

## కోటి 51 లక్షలకు పైగా నగదు జప్తు, కోటి 48 లక్షలకు పైగా విడుదల



పెద్దపల్లి,మే 02(జనంసాక్షి) : పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో నిర్వహించిన తనిఖీలలో ఇప్పటి వరకు కోటి 51 లక్షల 38 వేల 82 రూపాయలను జప్తు చేసి, సరైన ఆధారాలు పరిశీలించి గ్రీవెన్స్ కమిటీ కోటి 48 లక్షల 58 వేల 702 రూపాయలను విడుదల చేసినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 6 లక్షల 81 వేల 830 రూపాయలు, లిపెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 17 లక్షల 5 వేల 500, చెన్నూరు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 8 లక్షల 59వేల 200 రూపాయలు, బెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 49 లక్షల 41 వేల 922 , మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 15 లక్షల 76 వేల 330 రూపాయలు సీజ్ చేయగా, ఆధారాలను పరిశీలించిన గ్రీవెన్స్ కమిటీ పూర్తి స్థాయిలో నగదును విడుదల చేయడం జరిగిందని అన్నారు.రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో22 లక్షల 90 వేల 90 రూపాయలు సీజ్ చేయగా, ఆధారాలను పరిశీలించి 20 లక్షల 61 వేల 710 రూపాయలను, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 30 లక్షల 83 వేల 210 రూపాయలు నగదు సీజ్ చేయగా, ఆధారాలను పరిశీలించి 30 లక్షల 32 వేల 210 రూపాయలను విడుదల చేశామని అన్నారు.

## జాతీయ స్థాయి ప్రేరణ శిక్షణకు ఇద్దరు విద్యార్థులు ఎంపిక

పెద్దపల్లి,మే 02(జనంసాక్షి) : కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రేరణ కార్యక్రమానికి పెద్దపెల్లి జిల్లా నుండి ఒక బాలిక, ఒక బాలురు ఎంపికయ్యారు. మే 13 నుంచి మే 17 వరకు గుజరాత్ రాష్ట్రంలోని వాదనగర్ లో జరిగే జాతీయ స్థాయి ప్రేరణ కార్యక్రమానికి ఎస్కార్ట్ టీచర్ తో కలిసి పాల్గొంటారు. ఏప్రిల్ 10న పెద్దపల్లి జిల్లాలో జరిగిన జిల్లా స్థాయి ప్రేరణ పోటీలలో బాలుర విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అప్పన్నపేట విద్యార్థి మొహమ్మద్ అలీ రిషన్, బాలికల విభాగంలో తెలంగాణ మోడల్ స్కూల్ ఓదెల పాఠశాలకు చెందిన పరిశే ఆభిజ్ఞ ఎంపికయ్యారు. వీరితోపాటు తెలంగాణ మోడల్ స్కూల్ ఓదెలకు చెందిన సుజాత బాటని లెక్చరర్ ఎస్కార్ట్ గా మే 9న గుజరాత్ కు బయలుదేరనున్నారు.గుజరాత్ లో వీరికి వాదనగర్ మ్యూజియంలో బస, భోజనం, విషయాలపై సమగ్ర అవగాహన, దేశ చారిత్రాత్మక వారసత్వ సంపద అధ్యయనాలు, వివిధ అంశాలపై వారం రోజులపాటు శిక్షణ ఇస్తారు.వీరితోపాటు వివిధ రాష్ట్రాల నుండి ఇద్దరు చొప్పున విద్యార్థులు వారం రోజుల పాటు వివిధ రాష్ట్రాల సాంస్కృతిక ఆచార వ్యవహారాలపై ఒకరి కొకరు వివరిస్తారు. ఇలాంటి జాతీయస్థాయి ప్రేరణ కార్యక్రమం జరగడం ఇదే మొదటిసారి.మన జిల్లా నుంచి జాతీయ స్థాయి ప్రేరణ కార్యక్రమానికి విద్యార్థులు ఎంపిక కావడం పట్ల లిజిల్లా విద్యాధికారి డి.మాధవి, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ పి. ఎం.షేక్‌లిహర్షం వ్యక్తం చేసి సంబంధిత విద్యార్థులకు తమ అభినందనలు తెలియజేశారు.మంచి అవకాశం సద్వినియోగం చేసుకుం





మొహమ్మద్ అలీ రిషన్.అప్పన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి మొహమ్మద్ అలీ రిషన్ 9వ తరగతి పూర్తయిందని, జాతీయ స్థాయిలో జరిగే ప్రేరణ శిక్షణకు ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని, 13 వ తేదీ నుండి జరిగే శిక్షణా కార్యక్రమంలో దేశం లోని వివిధ రాష్ట్రాల నుండి వచ్చే విద్యార్థులను కలుసుకోవడం, వారితో మమే కమై వారి సాంస్కృతిక ఆచారాలూ తెలుసుకోవడం, మన జిల్లా, రాష్ట్రం యెక్క గొప్పతనాన్ని వివరించడం ఆనందాన్నిస్తాయన్నారు

# పకడ్బందీగా పోలింగ్ విధులు నిర్వహించాలి

**పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా**



పెద్దపల్లి,మే 02(జనంసాక్షి) : భారత ఎన్నికల కమీషన్ జారీ చేసిన నిబంధనల ప్రకారం పకడ్బందీగా పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ విధులు నిర్వహించాలని, అందుకు పూర్తిగా సన్నద్ధం కావాలని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా అన్నారు.గురువారం పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా పెద్దపల్లి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సహాయ రిటర్నింగ్ అధికారి బి.గంగయ్య ఆధ్వర్యంలో పోలింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాన్ని పరిశీలించారు.పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా మాట్లాడుతూ, మే 13న జరిగే పోలింగ్ ను విజయవంతం చేసేందుకు పోలింగ్ అధికారులు ఎన్నికల కమీషన్ నిబంధనలు, మార్గదర్శకాలపై అవగాహన కలిగి, సమస్య ఉత్పన్నమైతే అనుసరించాల్సిన విధి, విధానాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు.పోలింగ్ అధికారులు ఉదయం మాక్ పోలింగ్ నిర్వహించాలని, పోలింగ్ ఏజెంట్లు రాని పక్షంలో 15 నిమిషాలు వేచి చూసి తర్వాత మాక్ పోలింగ్ నిర్వహించాలని, పోలింగ్ రోజు ప్రతి రెండు గంటలకు పోలింగ్ కేంద్రంలో నమోదవుతున్న పోలింగ్ శాతం వివరాలను అందజేయాలని, పోలింగ్ ముగిసే సమయంలో నిబంధనలను పాటిస్తూ అవసరమైన రిపోర్టులు అందజేయాలని, పోలింగ్ సమయంలో ఇబ్బందులు ఎదురైతే వెంటనే సెక్టార్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యాదవుల అభివృద్ధి పథకాలు ఎక్కడ

– గొర్రెల పథక నగదు బదిలీకి తేదీని ప్రకటించాలి

– మారం తిరుపతి యాదవ్



**పెద్దపల్లి,మే 02(జనంసాక్షి) :** స్థానిక పెద్దపల్లి సిరి ఫంక్షన్ హాల్ లో గురువారం మారం తిరుపతి యాదవ్ యాదవ ఆత్మీయులతో సమావేశాన్ని నిర్వహించారు. మొన్న పత్రికా ప్రకటనలో మేకల మల్లేశం యాదవ్ సందనవేని రాజేందర్ యాదవ్ పేర్లతో విడుదలైన పత్రిక ప్రకటనను ఖండిస్తూ వారికి అఖిల భారత యాదవ మహాసభ సంబంధించిన పదవులు జిల్లా స్థాయివి అనీ, నేను రాష్ట్రస్థాయి పదవి బాధ్యతలను నిర్వహిస్తున్నానని అఖిల భారత యాదవ మహాసభకు మారం తిరుపతి యాదవ్ కు సంబంధం లేదు అన్నట్టుగా ప్రకటన చేశారని వారి అజ్ఞానపు బుద్ధిని క్షమిస్తూ ఖండిస్తున్నానన్నారు. దీనికి కారకులు స్థానిక ఎమ్మెల్యే, మంత్రి ఒత్తిడి మేరకు అలాంటి చర్యలకు వారు పాల్పడ్డారని గ్రహిస్తున్నానని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఓదెల మల్లికార్జున స్వామి టెంపుల్ చైర్మన్ గా మేకల మల్లేశం యాదవ్ నియమితులయ్యారని గత ప్రభుత్వలో చేపట్టిన అభివృద్ధి పనులు ఇంకా పూర్తి కాకుండా ఉన్నాయని వాటికి ఎక్కడ ఇబ్బంది, ఆటంకాలు కలుగుతాయో అనే ఉద్దేశంతో మేకల మల్లేశం యాదవ్ ఒత్తిడికి లోనై సంతకం చేసి ఉంటారని నేను భావిస్తున్నానని అన్నారు. స్వార్థ రాజకీయాలతో అధికారం ఎటువైపు ఉంటే అటు ఉండే వ్యక్తుల గురించి నేను పెద్దగా పట్టించుకోనని, నిస్వార్థంతో యాదవులకు సేవ చేస్తున్నానని దానిని పెద్దపల్లి జిల్లాలో ఉన్న యాదవులందరూ గుర్తిస్తున్నారని ఉన్నారు.కాల్వ శ్రీరాంపూర్ ఎంపీపీ నూనెటి సంపత్ యాదవ్,కాల్వ శ్రీరాంపూర్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజ కొమురయ్య,ధర్మారం మాజీ ఉపసర్పంచ్ ఆవుల లత, సలేంద్ర రాములు యాదవ్,గొడుగు మల్లేష్ యాదవ్,ఓదెల మండలం గొర్ల కాపర అధ్యక్షుడు బండ నిఖిల్ యాదవ్,దాడి చంద్రమౌళి యాదవ్,బత్తిని లక్ష్మణ్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్రావుపల్లి యాదవ సంఘం అధ్యక్షుడు మంద స్వామి యాదవ్,జూలపల్లి యాదవ సంఘం అధ్యక్షుడు కొమ్మ ఐలయ్య,మల్లెతుల నరసయ్య మల్లెపూల మల్లేశం పోల గాని సతీష్,పెద్ద కాల్వల గ్రామ శాఖ అధ్యక్షుడు బాపు యాదవ్ పొలం మల్లయ్య ,వేల్పుల కుమార్, సదయ్య శంకరయ్య, కాలువ కొమురయ్య ,కత్తర్ల స్వామి, వేంసాని కొమురయ్య యాదవ్,,మారం ఐలయ్య యాదవ్, మల్లెత్తుల రమేష్ యాదవ్ ,మారం వెంకట రమణ యాదవ్,మల్లెతుల రమేష్ యాదవ్ ,మారం వెంకటేశం యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**పెద్దపల్లి,మే 02(జనంసాక్షి) :**

సుల్తానాబాద్ మండలం రెబ్బల్ దేవ్ పల్లి గ్రామంలో గురువారం ఉపాది హామి కూలిలచే మహిళ సాదికారిత కేంద్రం ఆధ్వర్యంలో జెండర్ స్పెషలిస్ట్ స్వప్న ఓటు హక్కు ప్రాముఖ్యత వివరించి ఓటర్ ప్రతిజ్ఞ నిర్వహించారు.

మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న మాట్లాడుతూ,లిబేటీ బచావో బేటీ పడవో కార్యక్రమంలో భాగంగా మహిళలు తమ హక్కులు, చట్టాలు, అత్యవసర సమయాలలో సంప్రదించవలసిన హెల్ప్ లైన్, టోల్ ఫ్రీ నెంబర్స్, సఖీ కేంద్రం సేవలు, బాల్య వివాహ నిషేధ చట్టం, పిల్లల, వయో వృద్ధులు, వికలాంగుల సంరక్షణ గురించి వివరించారు.అనంతరం పని ప్రదేశాల్లో మహిళలపై వేధింపులు, లింగ వివక్షత వంటి సందర్భాలలో అవసరమయ్యే మహిళా చట్టాలు పి.సి అండ్ పి.ఎన్.డి.టి చట్టం, పిల్లల సంరక్షణ కొరకు పోక్సో చట్టం, పోష్ చట్టం, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పంచాయతీ కార్యదర్శి నితీష్ రావు, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేశం, ఉపాధి హామీ కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కే మాదిగల మద్దతు.

పెద్దపల్లి,మే 02(జనంసాక్షి) : ఎంఆర్పీఎస్ సృష్టి కరణ పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ కు మాదిగలు మద్దతుగా నిలుస్తున్నట్లు ఎం ఆర్పీ ఎస్ నాయకులు స్పష్టం చేసారు. రాష్ట్ర అధ్యక్షుడు మేడిపల్లి బాపయ్య ఆదేశాల మేరకుపార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పూర్తిగా మద్దతు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎస్సీల ఏబిసిడిలు వర్గీకరణ కొరకై సుప్రీంకోర్టులో ప్రత్యేక న్యాయవాదులను ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం ప్రతినిధులను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజ నరసింహ, ప్రభుత్వం విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో వర్గీకరణ అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరిస్తుందన్నారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్సీ, రాజ్యసభ, కార్పొరేషన్ పదవులలో ప్రాధాన్యత గురించి ఏప్రిల్ 13 న ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు ఎమ్మార్పీఎస్ కాంగ్రెస్ పార్టీకి, ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కి మద్దతు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశం లో కొంద్ర శంకర్ మాదిగ, దుర్గ ప్రసాద్ మాదిగ,కన్నూరి బాబు,కొయ్యాల మొండి,కాంపెల్లి బాబు,రేగుల స్వామి, పల్లె రాజయ్య, పల్లె లింగయ్య, కిరణ్, సాయికుమార్, మహంకాళి దినేష్ తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ రాజ్యాంగాన్ని మార్చే కుట్ర

**బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కు పూర్తి మద్దతు**

**రాష్ట్ర దళిత సంఘం, జిల్లా ప్రణాళిక సంఘం అధ్యక్షులు కంసాల శ్రీనివాస్**

పెద్దపల్లి,మే 02(జనంసాక్షి) : బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర చేస్తుందని, కాంగ్రెస్ పార్టీ డబ్బులు ఉన్నవారికి టికెట్లు కేటాయిస్తున్నారని రాష్ట్ర ఎస్సీ సంఘం, జిల్లా ప్రణాళిక సంఘం అధ్యక్షుడు కంసాల శ్రీనివాస్ అన్నారు.పెద్దకల్వల లోని కలెక్టరేట్ ముందు దళిత నేతలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపి దళిత సమాజానికి వ్యతిరేకంగా ఉన్నాయని, సామాజిక న్యాయం కొరవడిందని అన్నారు . పెద్దపల్లి పార్లమెంటు స్థానాన్ని మాదిగలకు కేటాయించకుండా అవమాన పరుస్తున్నారని, కేవలం ఒకే కుటుంబం కు కేటాయించి వారే లబ్ధి పొందుతున్నారని ఆరోపించారు. చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మంత్రి పదవి ఇవ్వకుంటే వంశీకి ఎంపీ టికెట్ ఇవ్వాలని ఒప్పందం కుదుర్చుకున్నారని విమర్శించారు.కొప్పుల ఈశ్వర్ కు పూర్తి మద్దతు ఇస్తామని అన్నారు. నేతకాని రాష్ట్ర అధికార ప్రతినిధి గొల్ల రాజమల్లు మాట్లాడుతూ రాజకీయ ఓనమాలు తెలియని వంశీకృష్ణకు టికెట్ కేటాయించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ జెండాలు మోసిన వారికి ఏమీ లేదని విమానంలో తిరిగే వంశీకృష్ణకు ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. పెద్దపెల్లి పార్లమెంటు పరిధిలో 265,000 మంది నేతకాని, లక్ష 90 వేల మంది మాదిగలు, 75 వేల మాలలు ఉన్న వీరందరిని కాదని డబ్బులు ఉన్నవారికే టికెట్ కేటాయించారని ఆరోపించారు . ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక కన్వీనర్ ముత్యాల గంగారం, తెలంగాణ మాదిగ దండోరా వర్కింగ్ ప్రెసిడెంట్ కూసనపల్లి రవి, తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు మంథని లక్ష్మయ్య ,జిల్లా అంబేద్కర్ ఉపాధ్యక్షులు వేల్పుల గట్టయ్య, మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు అక్కపాక సంపత్ ,అంబేద్కర్ సంఘం యువజన అధ్యక్షుడు చిలుముల మహేందర్ , మాదిగ హక్కుల పోరాట సమితి పెరిక బానేష్, జగిత్యాల జిల్లా నేతకాని అధ్యక్షులు దుర్గం రవి నేతకాని, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

### కార్యకర్తల సమావేశం విజయవంతం చేయండి

ముత్తారం(జనంసాక్షి)మండల కేంద్రంలోని శ్రీ వెంకట లక్ష్మి గార్డెన్స్లో మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరుగుతుందని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ యువజన నాయకుడు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు హాజరు కానున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన అన్ని విభాగాల నాయకులు, మహిళా, యూత్, ఎస్సీ సెల్, బీసీ సెల్, కిసాన్ సెల్, మైనార్టీ సెల్, వివిధ హోదాల్లో గల తాజా మాజీ ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## అవార్డు గ్రహీత రమేష్ కు సన్మానం

ముత్తారం (జనంసాక్షి )అడవీ శ్రీరాంపూర్ గ్రామ సాయి మారుతి కళా మండలి గోస్కుల కొమురయ్య కళాబృందం సభ్యుడైన మండల రమేష్ గోదావరిఖని స్నేహ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో సౌత్ గోవాలో జరిగిన ఇంటర్నేషనల్ డ్యా న్స్ డే సందర్భంగా కళాకారులం అనే పాటకు గాను ఐకాన్ అవార్డు అందుకున్న సందర్భంగా కళామండలి అధ్యక్షుడు కునూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో సభ్యులు గురువారం ఘనంగా సత్కరించారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిది మే 2 (జనం సాక్షి).**పార్లమెంట్ ఎన్నికలలో బాగంగా గురువారము వేములవాడ అర్బన్ మం దలంలోని మారుపాక గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బూర బాబు ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం నిర్వ హిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గత ప్రభుత్వం చేసిన అభివృధి పనులు చెపుతూ కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో కల్లి బొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చాక వారు ఇచ్చిన గ్యార ంటీలలో ఒక్కటీ కూడ నెరవేర్చలేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కూడ మరెన్నో హామీలు ఇస్తూ ప్రజలను మభ్య పెట్టా లని చూస్తున్నారని, ఇలాంటి వాటిని నమ్మి మోసపోవద్దని ఓటర్లకు తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థినీ గెలిపిం చుకుంటే మన బాధలు డిల్లిలో గొంతువిప్పే వినోద్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి బారి మెజారిటీతో గెలిపించుకుందామన్నారు. ఆయన వెంట నాయకులు గోనెల సత్తయ్య,తుమ్మలరవి, బూర ప్రభాకర్,తుమ్మల శ్రీను, కొండ స్వామి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ సభను విజయవంతం చేయాలి



**ముస్తాబాద్ మే 2 ( జనం సాక్షి)**పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 8వ తారీఖున ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విచ్చేస్తున్న సందర్భంగా, బహిరంగ సభను విజయవంతం చేయాలని బహిరంగ సభ సంబంధించి సన్నాహక సమావేశాన్ని ,మండల అధ్యక్షులు మెరుగు అంజా గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో దిశా నిర్దేశం చేయుటకు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి హాజరై సభను విజయవంతం చేయాలని మండలంలోని ప్రతి గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల ,ప్రధాన కార్యదర్శి సౌల క్రాంతి, జిల్లా అధికార ప్రతినిది మల్లారపు సంతోష్ రెడ్డి జిల్లా కార్యదర్శి మీస సంజీవ్, వివిధ మోర్చాల అధ్యక్షులు కుడుకల జనార్ధన్, చిగురు వెంకన్న, వరి వెంకటేష్, నాయకులు , మహేందర్, తిరుపతి, రమేష్ రెడ్డి, శంకర్, పద్మ,, మల్లేశం, అన్నమనేని శ్రీనివాసరావు, డిటి సత్తయ్య, కళ్యాణ్, మహేష్ పోరడి రాజు, గూడ బాల్రెడ్డి, కాసోడీ రమేష్,, కదిరి తిరుపతి, బాబు, ప్రశాంత్, అజయ్, గణేష్, గుడికందుల మహే ందర్, చంద్రశేఖర్, శ్రీనివాస్, సాయి తదితరులు పాల్గొన్నారు

# మోడీ పర్యటనను విజయవంతం చేయండి

## వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి జయశ్రీ



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 2 (జనంసాక్షి).**పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 8 న కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని వేములవాడ నియోజకవర్గ కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనను విజయవంతం చేయాలని నియోజకవర్గ ఇన్చార్జి జయశ్రీ అన్నారు. గురువారము వేములవాడ అర్బన్ మండల బిజెపి అధ్యక్షులు చింతపల్లి వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో అర్బన్ మండల కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిథిగాహాజరైన ఆమె మాట్లాడుతూ 8 న ప్రధాని మోడీ పర్యటన ఉన్న క్రమంలో అర్బన్ మండలములోని గ్రామాల నుండి అధిక సంఖ్యలో ప్రజలను తరలించాలని వారికి సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్, యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జింక అనిల్, జిల్లా కార్యదర్శి బుర్ర శేఖర్ గౌడ్,చింతపెల్లి మోహన్, ప్రశాంత్,బూత్ అధ్యక్షులు,శక్తి కేంద్రం ఇంచార్జ్ లు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ బహిరంగ సభ ను విజయవంతం చేయండి



**రుద్రంగి మే 2 (జనం సాక్షి)**రుద్రంగి మండల కేంద్రంలో బీజేపీ మండల అద్యక్షులు అల్లూరి అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో మండల సమావేశం నిర్వహించి , ఇంటి ఇంటికి తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తూ మోడీ సభ కి రావాలని ఆహ్వానించడం నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ మండల అద్యక్షులు అల్లూరి అశోక్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ గారి సభ కి పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలని,3 వ సారి ప్రధాన మంత్రిగా మోడీ,2వ సారి ఎంపీగా బండి సంజయ్ గారిని గెలిపించాలని అన్నారు. బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు నంద్యాడపు వెంకటేష్ మాట్లాడుతూ 8 వ తేదీన దక్షిణ కాశి గా పేరు గాంచిన శ్రీ రాజరా జేశ్వర స్వామి సన్నిధికి ప్రధాని మోడీ వస్తున్నారు, ఇట్టి సభ కి యువతి యువకులు,విద్య వేత్తలు,మేధావులు,మహిళలు,యువజన సంఘాలు, కుల సంఘాలు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని అన్నారు. కాంగ్రెస్, బి ఆర్ యస్ నాయకులు బండి సంజయ్ పై అసత్యపు ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు,బండి సంజయ్ ఎంపీ గా గెలిచాక గతంలో ఎంపీలు గా చేసిన కాంగ్రెస్,బి ఆర్ యస్ ఎంపీ లు రుద్రంగి కి ఎలాంటి అభివృద్ధి చేయలేదని, కాంగ్రెస్ ,బి ఆర్ యస్ నాయకుల మాటల్లో అభివృద్ధి ఉంటుంది,ఎంపీ గా బండి సంజయ్ 50 లక్షల వరకి చేసిన అభివృద్ధి ప్రొసీడింగ్ రూపంలో ఉన్నాయి అని ,ప్రయాణికులు,ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని తెలిసిన ఎంపీ బండి సంజయ్ బస్ స్టాండ్ లో ,ఇందిరా చౌక్ లో మరు గుదొడ్లు నిర్మాణం కోసం ,రుద్రంగి ప్రజల కోసం సంత నిర్వహించే వెజిటబుల్ అంగడి కొరకు నిధులు ఇచ్చారని,కాంగ్రెస్ అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చారు,100 రోజుల్లో ఇచిన హామీలు నెరవేర్చలేదని మండి పడ్డారు, కాంగ్రెస్ హస్తం భస్మాసుర హస్తం,ప్రజలని మోసం చేయాలని చూస్తే నమ్మే పరిస్థితుల్లో లేరని,మోడీ ప్రధానిగా లేని భారత దేశాన్ని ప్రజలు ఊహించుకోలేకపోతున్నారని, 400 సీట్లు పైగా బిజెపి ఎంపీలు గెలుస్తారని,బండి సంజయ్ గారు అత్యధిక మెజార్టీ తో ప్రజలు గెలిపించబోతున్నారని అన్నారు.ఈ కార్యక్రవ ంలో గడ్డం రవీందర్,మీసాల రవీందర్,మోతే నితిన్,నెవూరి కిషన్, గసికంటి సురేష్,పండుగు గంగాధర్,పడాల నరేష్,కంటే నవీన్, ఊరడి మధు,మ్యాకల శ్రీకర్,అక్కేనపెల్లి నర్సింగ రావు, మర్రిపెల్లి దశరథం,రెడ్డి,దరిశెట్టీబాలకృష్ణ,చిట్యాల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అడ్లూరు ఎస్సీ కాలనీలో ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియ ప్రారంభం మల్లికార్జున్ బాబు



**జిల్లా ప్రతినిధి మే 2 (జనం సాక్షి)**నేటి నుండి కామారెడ్డి మండలంలోని అడ్లూర్,ఎస్సి కాలనీలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ ప్రారంభమైందని, రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవలసిందిగా జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు అన్నారు. గురువారం కామారెడ్డి మండలం అడ్లూర్, ఇస్రోజివాడ లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పౌర సరఫరాల జిల్లా మేనేజర్ నిత్యానందం తో కలిసి పరిశీలించారు. అడ్లూర్ లో కేంద్రాలను ధాన్యం రాసులు వస్తున్నందున కేంద్రాలను ఏర్పాటు చేసి మంచినీరు, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లను అందుబాటులో ఉంచామని తెలిపారు. కాగా జిల్లాలో ఇప్పటి వరకు 28,189 మంది రైతుల నుండి 342 కోట్ల విలువగల ఒక లక్ష 55 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 235 కోట్లు చెల్లించామని అన్నారు. ఇదే రోజు గత సంవత్సరం యాసంగిలో 45,483 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 13 కోట్ల 79 లక్షలు చెల్లించామని, గత సంవత్సరంతో పోలిస్తే రికార్డు స్థాయిలో ఒక లక్ష 10 వేల మెట్రిక్ టన్నుల మేర అధికంగా ధాన్యం కొనుగోళ్లు చేశామని అన్నారు.కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించడంతో పాటు ధాన్యం వచ్చిన వెంటనే తూకం వేసి ట్యాగ్ చేసిన మిల్లులకు తరలిస్తూ వెంటవెంటనే ట్యాబ్ ఎంట్రీ చేసి డబ్బులను రైతుల ఖాతాలో వేస్తున్నామన్నారు.రైతులు కూడా ధాన్యాన్ని ప్యాడి క్లీనర్ ద్వారా శుభ్రపరచి, తాళ్లు లేకుండా, 17 శాతం తేమ మించకుండా నాణ్యతా ప్రమాణాల మేరకు ధాన్యం తెచ్చి మద్దతు ధరను పొందవలసినదిగా సూచించారు. కేంద్రం నిర్వాహకులు కూడా రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అవసరమైన గొనె సంచులు, టార్పాలిన్లు అందించాలన్నారు.మిల్లర్లు కూడా ఎటువంటి కటింగ్ లు చేయవద్దని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ సవరణ కోసమే బిజెపి 400 సీట్లు అడుగుతుంది

## మాదిగ దండోరా నాయకులు సడిమెల ఎల్లం

**ముస్తాబాద్ మే 2( జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలోని విలేకరులతో మాట్లాడుతున్న, దండోరా నాయకులు సడిమెల ఎల్లం బిజెపి కుట్ర కుతం త్రాలతో మరొకసారి ప్రభుత్వాన్ని పరిపాలించాలని దళితుల నోట్లో మట్టి కొట్టాలని భావిస్తున్నాడు, భారత రాజ్యాంగ ప్రకారం రాజ్యాంగంలో ఏదైనా సవరణ చేయాలన్న, ఒక పార్టీకి ప్రజల మద్దతుతో 363 సీట్లు రావాలి, అది కూడా ఇతర పార్టీ మద్ధుతో కాకుండా కేవలం ఎన్నికల సమయంలోనే వచ్చే సీట్లతో 363 అంతకన్నా ఎక్కువ సీట్లు వస్తే, ఆ పార్టీకి రాజ్యాంగంపై పూర్తి హక్కు దక్కుతాయి, రాష్ట్రపతి అనుమతులు లేకుండానే రాజ్యాంగంపై పూర్తి హక్కుతో, ఆ పార్టీ రాజ్యాంగంలో సవరణలు చేయవచ్చు ఎవరి అనుమతులు లేకుండా కొత్త చట్టాలు తీసుకోవచ్చు, పూర్తిగా రాజ్యాంగాన్ని రద్దు చేయవచ్చు బిజెపి మనసులో రాజ్యాంగాన్ని మార్చే ఆలోచన తపన ఉంది, అందుకే బిజెపి 400 సీట్లు అడుగుతుంది, ఈ రాజ్యాంగాన్ని మారిస్తే భారతదేశంలో ఎన్నికలు ఉండవు, డబ్బులు ఉన్నందే రాజ్యం, దళితులకు ఇక మూతికి ముంత ముడ్డికి చీపురు, వెనుకటి రోజులు రావడా నికి బిజెపి ప్లాన్లు రచిస్తుంది దీన్ని దళితులు గమనించి సరైన గుణపాఠం పార్లమెంటు ఎన్నికల్లో చూపించాలని అన్నారు, బోయినపల్లి వినోద్ కుమార్ కారు గుర్తుకు ఓటు వసి గెలిపించాలని సడిమల్లెల కోరారు



# ఓటు ప్రజాస్వామ్యానికి పునాది వెంకటేష్




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 2 (జనం సాక్షి)**ఓటు ప్రజాస్వామ్యానికి పునాది అని, ఓటు అనే రెండక్షరాల పదం దేశ చరిత్రనే మార్చేస్తుందని స్వీప్ నోడల్ అధికారి వెంకటేష్ అన్నారు. స్వీప్ కార్యక్రమాలలో భాగంగా గురువారం వాక్ టు పోలింగ్ స్టేషన్, కార్యక్రామాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా తక్కువ శాతం ఓటింగ్ నమోదైన కామారెడ్డి పట్టణంలోని 245 వ పోలింగ్ బూతును సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ గతిని మార్చే ఓటు అనే వజ్రాయుధం మీ చేతిలో ఉందని,ఓటు ప్రాముఖ్యతను గుర్తెరిగి మే 13 న జరగబోయే పార్లమెంటు ఎన్నికలల్లో తప్పక ఓటు వేయాలని కోరారు. గ్రామీణ ప్రాంతాలలో ఓటింగ్ శాతం బాగున్నా పట్టణ ప్రాంతాలలో వివిధ కారణాలరీత్యా తక్కువ శాతం ఓటింగ్ నమోదవుచున్నదని అన్నారు. వేసవి తీవ్రత, పట్టణ ప్రాంతాలలో ఓటింగ్ తక్కువగా నమోదు కావడం వంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని, వివిధ వర్గాల అభ్యర్థన మేరకు భారత ఎన్నికల సంఘం ప్రస్తుత పార్లమెంటు ఎన్నికలలో పోలింగ్ సమయాన్ని ఒక గంట ఎక్కువ చేసిందని అన్నారు. వాస్తవానికి సాధారణ ఎన్నికలలో పోలింగ్ ఉదయం 7 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉండగా, ఈ సారి మాత్రం ఉదయం 7 నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందని అన్నారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున సాద్యమైనంత వరకు ఉదయం వేళలో ఓటు హక్కు వినియోగించుకోవాలని, మీతో పాటు మీ కుటుంబ సభ్యులు, చుట్టుప్రక్కల వారు ఓటు వేసేలా అవగాహన కలిగించాలని వంద శాతం ఓటింగ్ జరగాలని అన్నారు. అనంతరం ఓటు ప్రాముఖ్యత, నేను ఖచ్చితంగా ఓటేస్తాను అని ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జనార్దన్, బూతు స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలతో సమావేశమైన అక్కరాజు శ్రీనివాస్



**ముస్తాబాద్ మే 2 (జన ం సాక్షి)**కరీంనగర్ బీఆ ర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కు మద్ద్తుగా, ముస్తాబాద్ మండలం నామాపురం గ్రామంలో పాల్గొని పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉపాధి హామీ కూలీలతో సమావేశమై మాజీ ఎంపీపీ అక్కడ శ్రీనివాస్ మాట్లాడుతూ, కరీంనగర్ బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ గారిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేసిన, మాజీ ఎంపీపీ ఈ కార్యక్రవ ంలో, బీఆర్ ఎస్ మండల అధ్యక్షులు బొంపెల్లి సురేందర్ రావు , మాజీ ఏఎంసీ యాది మల్లేష్ , గ్రామ శాఖ అధ్యక్షులు తాడేపు అనిల్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు వకిలో ద్దిన్, దేవేందర్,బాల్ చంద్రం,రాజు ఏల్లం, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు ప్రచారంలో పాల్గొన్నారుమన బోయినపల్లి వినోద్ కుమార్ అందరి వాడు మనందరికీ సుపరిచితుడు కాబట్టి మీ ఓటు కారు గుర్తుకు వేసి వినోద్ కుమార్ గారిని గెలిపించాలని ఓటర్లను కోరిన బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ప్రజాప్రతినిధులు

## పెద్దమ్మ తల పూజ కార్యక్రమం లో పాల్గొన్న నాయకులు

**ముస్తాబాద్ మే 2( జనం సాక్షి)** ముస్తాబాద్ మండలం అవునుర్ గ్రామంలో పెద్దమ్మ తల్లి పండగ పూజ కార్యక్రమానికి హాజరైన ,బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకట స్వామి మాట్లాడుతూ ముదిజులకు కుల దేవత అయిన పెద్దమ్మ తల్లి ప్రతి గ్రామంలో పెద్దమ్మ దేవాలయం ఏర్పాటు చేయడం జరిగింది, మండల ప్రజలను ఆ పెద్దమ్మ తల్లి చల్లగా చూడాలని కోరినట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి,ముదిరాజు సంఘము అధ్యక్షుడు సంఘము సభ్యులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు



# ఇంటింటికి కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం



**ఎల్లారెడ్డిపేట, మే 02, (జనంసాక్షి):** ఎల్లారెడ్డిపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి వెలిచాల రాజేందర్రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు రమేష్లు బండలింగంపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో గ్రామశాఖ అధ్యక్షులు చెన్నిబాబుతో పాటు జిల్లా నాయకులు, వివిధ అనుబంధ సంఘాల, అధ్యక్షులు వివిధ గ్రామశాఖల అధ్యక్షులు ఆయా గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, సద్ది లక్ష్మారెడ్డిలు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులందరిని గెలిపించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డిని గెలిపించినట్లు ప్రజలు అందరూ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థులను పార్లమెంట్ సభ్యులుగా గెలిపించి కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా గెలిపించాలని వారు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. బిఆర్ఎస్ పార్టీ ఎన్నో వాగ్దానాలు చేసి పది సంవత్సరాల కాలంలో ఒక్క వాగ్దానం కూడా పూర్తి చేయలేదని వారు తీవ్రంగా విమర్శించారు. రేవంత్రెడ్డి అధికారంలోకి వచ్చి నాలుగు నెలకె ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలు అమలు చేయడం జరిగిందన్నారు. అయినప్పటికి బిఆర్ఎస్, బిజెపి పార్టీలు కాంగ్రెస్ అమలు చేస్తున్న గ్యారెంటీలను నమ్మొద్దని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే పార్లమెంట్లో కూడా 14 ఎంపి లు చేసుకోవచ్చని ప్రజలు ఇది గ్రహించాలని అన్నారు. బిఆర్ఎస్, బిజెపిలకు ఓటు వేసి ఓటును పాడు చేసుకోవద్దని వారు ప్రజలను కోరారు. ఎల్లారెడ్డిపేట, రాచర్ల బొప్పాపూర్, అల్మాస్పూర్, అక్కపల్లి, దుమాల వివిధ గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు.

## బొప్పాపూర్ హైస్కూల్లో క్రీడల వేసవి శిక్షణ శిబిరం



**ఎల్లారెడ్డిపేట, మే 02, (జనంసాక్షి):** ఎల్లారెడ్డి పేట మండలంలోని బొప్పాపూర్ గ్రామంలో గల ప్రభుత్వ హైస్కూల్లో గురువారం నుండి నెల రోజుల వరకు విద్యార్థులకు వేసవికాలం సందర్భంగా ఉచిత క్రీడల శిక్షణ శిబిరం నిర్వహించడం జరుగుతుందని పాఠశాల పిఈటి పంతం ప్రభాకర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, రాజన్న సిరిసిల్లా జిల్లా యువజన క్రీడల అధికారి ఆద్వర్యంలో ఉచిత వాలీబాల్ శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని క్రీడకారులు ఆస్తకి ఉన్నవారు తమ పేర్లను తన సెల్ నెంబర్ 8008494801కు ఫోన్ చేసి నమోదు చేసుకోవాలన్నారు. వాలీబాల్ క్రీడలలోని మెలుకువలను నేర్పించడం జరుగుతుందన్నారు. ప్రతి రోజు ఉదయం 6 గంటల నుండి 8:30 వరకు, సాయంత్రం 4:30 నుండి 6:30 వరకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పిఈటి ప్రభాకర్ తెలిపారు.

## మట్టిలో మాణిక్యం రైతు బిడ్డ దేవరాజుకు సైకాలజీలో పీ,హెచ్ డి పట్టా



**కామారెడ్డిజిల్లా ప్రతినిధి మే 2 (జనంసాక్షి)**కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు,మహా పురుషులవుతారని రుజువు చేశాడు రైతు బిడ్డ దేవ రాజు ,ఆయన సైకాలజిస్టులో 5 సంవ త్సరాలు పరిశోధన చేసి పీ,హెచ్ డి పట్టా పొందారు.ఏప్రిల్ 30న హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ సదస్సులో సైకాలజిస్ట్ వైద్యురాలు స్వాతి చేతుల మీదుగా పీ,హెచ్ డి పట్టా అందుకున్నారు.వాటి బలాలు, తల్లిదం డ్రుల పాత్ర విద్యార్థులు సాధించాలనే తపన అంశాలను నవోదయ,మోడల్,స్కూల్ లలో 8, 10 తరగతులు చదువుతున్న విద్యార్థుల ప్రతి భను మార్కులను ఏ విధంగా ప్రభావితం చేయగ్ లవని పరిశోధన నిర్వహించారు .జా తీయ అంతర్జాతీయ సదస్సులో పాల్గొని ప్రసంగించి సైకాలజీ విభాగంలో పరిశోధన చేసి పలువురి మన్ననలు పొందారు. సైకాలజిస్టులో పీ హెచ్ డిపట్టాఅందుకున్నదేవరాజునుకామారెడ్డిజిల్లాలోని పలువురు,తోటి మిత్రులు అభినందించారు.

## ఎన్నికల సమయాన్ని ఒక గంట పెంపుదల జిల్లా కలెక్టర్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 2 (జనం సాక్షి)**ఈనెల 13న జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో పోలింగ్ సమయాన్ని ఒక గంట పెంచుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సాధారణ ఎన్నికల్లో పోలింగ్ సమయం ఉదయం 7 గంటల నుండి సాయ ంత్రం 5 గంటల వరకు ఉండగా, ఈ పార్లమెంటు ఎన్నిక ల్లో పోలింగ్ సమయాన్ని ఉదయం 7 గంటల నుండి సాయ ంత్రం 6 గంటల వరకు పెంచిందని ఆయన తెలిపారు.పోలింగ్ సమయం పెంపు వల్ల ఉద్యోగులు ,వ్యాపారస్తులు, కార్మికులు, ప్రజలు ఓటింగ్ ప్రక్రియలో అధిక సంఖ్యలో పాల్గొని ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఉందని అన్నారు.పట్టణ ప్రాంతంలో తక్కువగా ఓటింగ్ నమోదు,ప్రస్తుత వేసవి ఎండలు తదితర కారణాల వల్ల కేంద్ర ఎన్నికల సంఘం పోలింగ్ సమయాన్ని ఒక గంట పెంచిందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని సాధ్యమైనంత వరకు ఉదయం వేళ ఓటింగ్ వేసేలా చూడాలని కోరారు.వంద శాతం ఓటింగ్ నమోదు కావాలని అభిలషించారు.

## ఈనెల 4,5న హెూమ్ ఓటింగ్ నిర్వహణజిల్లా కలెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 2 (జనం సాక్షి)**ఈ నెల 4,5 తేదీలలో హెూమ్ ఓటింగ్ నిర్వహించనున్నామని జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 85 సంవత్సరాలు పైబడిన 181 మంది వృద్దులు, 258 మంది వికలాంగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఇంటివద్దనే ఓటు హక్కు వినియోగించుకోనున్నారని అన్నారు. ఇందుకోసం 25 ప్రత్యేక హెూమ్ ఓటింగ్ బృందాలను ఏర్పాటు చేసి 12 రూట్ల ద్వారా ఈ ప్రక్రియను కొనసాగించనున్నామని తెలిపారు. ఓటింగ్ గోప్యతను పాటిస్తూ పూర్తి పారదర్శకంగా నిర్వహించుటకు అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నామని,వీడియోగ్రఫీ చేస్తున్నామని,ఇందుకు సంబంధించిన సమాచారాన్ని రాజకీయ పార్టీలకు చేరవేశామని కలెక్టర్ తెలిపారు.హెూమ్ ఓటింగ్ ఓటర్లు ఆయా తేదీలలో ఇంటివద్ద తప్పక ఉండి ఓటు హక్కును వినియోగించుకోవలసినదిగా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## నేటి కేసీఆర్ బస్సు యాత్ర విజయవంతం చేయండి

### బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మేడి సదయ్య



**యైటింక్లయిన్ కాలని మే 02 (జనంసాక్షి) :** నేడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గోదావరిఖనిలో నిర్వహించే బస్సు యాత్రను విజయవంతం చేయాలని కాలని పట్టణ ప్రజలకు బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మేడి సదయ్య పిలుపునిచ్చారు. గురువారం ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నేడు గోదావరిఖనిలో కేసీఆర్ బసుయాత్రను సాయంత్రం 7గంటల ప్రారంభమవుతుందన్నారు. గత నెల 24వ తేదీన హైదరాబాద్ తెలంగాణ భవన్ నుంచి మొదలైన కేసీఆర్ బస్సు యాత్ర 3వ తేదీ రాత్రి గోదావరిఖని చేరుకుంటుందని తెలిపారు. ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిన సీఎం రేవంత్ రెడ్డి మీద ప్రజలకు అపనమ్మకం ఏర్పండిందన్నారు. తెలంగాణలో మళ్లీ కేసీఆర్ పాలన రావాలని కోరుకుంటున్నారని, కాంగ్రెస్ పాలనలో ప్రజలంతా ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని తెలిపారు. చెరువులు, కుంటలు ఎండిపోయాయని, పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ బుద్ది చెప్పాలన్నారు. పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి కోప్పుల ఈశ్వర్ కారు గుర్తుకు ఓటేసి గెలింపించాలని కోరారు. బీఆర్ఎస్ పదియేండ్ల పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించారు. నేడు జరిగే బస్సు యాత్రలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ విలేకరుల సమావేశంలో కార్పోరేటర్ మందల కిషన్ రెడ్డి, నాయకులు తాళ్ల రాజయ్య, దాసరి బాలరాజు, గూడెల్లి రాంచందర్, పులి రాకేష్, ఓరుగంటి శంకర్, గొడిసెల ఆనంద్, గోడిసెల రవి, నాంపెల్లి, శ్రావణ్‌కుమార్, పాషా, ఠాకూర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మీ ఇంటికి వెలుగును ఉచితంగా ఇస్తున్నాం

### అతి తక్కువ ధరకే గ్యాస్ ఇవ్వడం జరుగుతుంది

### ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలిపించాలని కాంగ్రెస్ శ్రేణులు



**యైటింక్లయిన్ కాలని మే 02 (జనంసాక్షి) :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెను ఎక్కిన తరువాత ఆరు గ్యారంటీలను అమలు చేయడం జరిగిందని దీనిలో భాగంగా మీ ఇంటికి వెలుగును ఉచితంగా ఇస్తున్నామని పలువురు కాంగ్రెస్ శ్రేణులు పేర్కోన్నారు. గురువారం 16, 18వ డివిజన్‌లో ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను గెలిపించాలని ఇంటింటికి తిరుగుతు మాట్లాడారు. అతి తక్కువ ధరకే గ్యాస్ ఇవ్వడం జరుగుతుందని, రాష్ట్రాన్ని సస్యమలం చేయడానికి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ముందుకేళ్లుతున్నామని తెలిపారు. గత 1 0 సంవత్సరాల నుండి మాయమాటలు చెప్పి మోసం చేసిన మోడీ మరియు కేడిలను బొంద పెట్టె అవకాశం మీకు వచ్చింది కాబట్టి ఈ ఎన్నికల్లో బీజేపీ మరియు బి.ఆర్.ఎస్ ను తగిన గుణపాఠం వచ్చేలా కర్రు వాసి వాతలు పెట్టె విధంగా మీరు అందరూ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి, 16.వ డివిజన్ అధ్యక్షుడు దాసరి రాజిరెడ్డి క్లస్టర్ దేవనపల్లి చక్రపాణి, జీ. గుండేటి రాజేష్, ఆకుల రాజిరెడ్డి, గౌస్ పాషా , ఓదెలు, కుమార్, గన్ను శ్రీనివాస్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేతికొచ్చిన వడ్లు బూడిద పాలు

**ముస్తాబాద్ మే 2 ( జనం సాక్షి)**ముస్తాబాద్ మండల రామలక్ష్మపల్లె గ్రామంలో, ఆరు గలాలు పండించిన పంట షావుకారికి ఇచ్చే సమయంలో వడ్లు ఆరబోసి రాసి చేయడం జరిగింది, వరి కోయకాలు కాలబెడుతూన, ఒక రైతు గాలికి కాల్కుంటూ వడ్ల రాసి కాళీ బూడిదయింది, జేల్లా ఎల్లయ్య రైతు , పాక దేవయ్య గడ్డివాము పశువుల దొడ్డి, కాలిపోయింది,పాక రామస్వామి కరెంటు వైర్ పైపులు చాటర్ డబ్బా మోటర్ కాలి బూడిదైంది , దాదాపు మూడు లక్షల పైన నష్టం వాటిల్లినట్లు, మాజీ సర్పంచి దమ్మ రవీందర్ రెడ్డి తెలిపారు, సిరిసిల్లకు ఫైర్ ఇంజన్ కు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకొని మంటలు ఆర్పినట్లు తెలిపారు

## రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ర్యాండమైజేషన్ పూర్తి చేశాం

### ఎన్నికల అధికారి




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 2 (జనం సాక్షి)**అనుబంధ ర్యాండమైజేషన్ ను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం ఈవీఎం గోదాములో ఇటీవల హైకోర్టు ఆదేశాల మేరకు రిలీజ్ అయిన 791 ఈవీఎం లతో పాటు రిజర్వు లో ఉన్న 191 కలిపి మొత్తం 990 ఈవీఎం ల అనుబంధ ర్యాండమైజేషన్ ను పూర్తి చేశారు. జహీరాబాద్ పార్లమెంటు స్థానానికి 19 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నందున అదనపు బ్యాలట్ యూనిట్ల అవసరం ఉన్నందున అనుబంధ ర్యాండ మైజేషన్ చేశామని కలెక్టర్ చెప్పారు. ఇట్టి ఈవీఎం ల మొదటి దశ పరిశీలన బుధవారం ఈ.సి.ఐ.ఎల్ ఇంజనీర్లచే పూర్తిచేశామన్నారు. జుక్కల్ కు 319, ఎల్లారెడ్డికి 338, కామారెడ్డి కి 333 ఈవీఎం లను కేటాయిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రమోహన్, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల పర్యవేక్షకులు ఉమలత తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ -2 ఏరియాలో 127 శాతం బొగ్గు ఉత్పత్తి

### ఏరియా జీఎం ఎల్.వి. సూర్యనారాయణ



**యైటింక్లయిన్ కాలని మే 02 (జనంసాక్షి) :** సింగరేణి సంస్థ ఆర్జీ -2 ఏరియాలో 127 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు ఏరియా జీఎం ఎల్వీ సూర్యనారాయణ తెలిపారు. గురు వారం విలేకరులతో మాట్లాడుతూ.... 2024-25 ఆర్థిక సంవత్సరములో ఏప్రిల్ మాసానికి సంభందించిన ఉత్పత్తి, ఉత్పాదకత, ఓవర్ బర్డన్ వెలికితీత మరియు రవాణా వివరాలను వెల్లడించారు. ఏప్రిల్ మాసంలో 6లక్షల 38వేల 4వందల టన్నులకు లక్ష్యానికి గాను 8లక్షల10వేల 7వందల టన్నులతో 127శాతం బొగ్గు ఉత్పతి సాధించడం జరిగిందని తెలిపారు. ఓవర్ బర్డన్ వెలికితీతలో 49లక్షల 34వేల క్యూబిక్ మీటర్లకు గాను 32లక్షల 62వేల 2వందల క్యూబిక్ మీటర్ల వెలికితీయడం తీయడం జరిగిందని తెలిపారు. ఆర్జీ 2 ఏరియా నుండి రైలు మరియు రోడ్ మార్గం ద్వారా 9లక్షల 62వేల 4వందల టన్నుల బొగ్గును రవాణా చేయడం జరిగిందని తెలిపారు. ఉపరితల గనులకు దీటుగా వకిల్ పల్లి భూగర్బ గని కూడా 28వేల 4వందల టన్నులకు లక్ష్యానికిగాను 72వేల 2వందల టన్నులతో 254శాతం బొగ్గు ఉత్పత్తి సాధించిందని అందుకుగా గని ఉద్యోగులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. రాబోయే రోజుల్లో ఇదే స్పూర్తిని కొనసాగిస్తూ సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఐఆర్ఎస్ మార్గనిర్దేశంలో డైరెక్టర్ల పర్యవేక్షణలో యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగిస్తూ రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని కోరారు.

## ప్రజా గొంతుక వినోద్ అన్నను భారీ మెజార్టీతో గెలిపించండి



### ఎంపీపీ గంగం స్వరూప

**రుద్రంగి మే 2 (జనం సాక్షి )**ప్రజా గొంతుక కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా బోయిన్పల్లి వినోద్ అన్నను ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ గంగం సరూప రాణి మహేష్, సస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, గ్రామ శాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్ అన్నారు. గురువారం రోజున వినోద్ కుమార్ గెలుపు కోసం స్థానిక నేతలు కంటి రెడ్డి మాడిశెట్టి ఆనందం స్థానిక బిఆర్ఎస్ నేతలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పార్లమెంటులో ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు నిలదీసే నాయకుడు మన వినోద్ అన్నా అని వినోద్ అన్నను భారీ మెజార్టీతో గెలిపించి ఢిల్లీకి పంపించాలని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టి నాలుగు నెలలు కావస్తున్న ఇచ్చిన ఒక్క హామీ నెరవేర్చలేని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం విమర్శించారు .కాంగ్రెస్ ప్రభుత్వం 60 ఏండ్లలో చేయలేని అభివృద్ధి ని సీఎం కేసీఆర్10 ఏండ్లలో చేసి చూపెట్టారని అన్నారు. సాగునీరు త్రాగునీరు 24 గంటల ఉచిత కరెంట్, రైతు బీమా, రైతు బంధు, రుణమాఫీ కళ్యాణ లక్ష్మి ,కెసిఆర్ కిట్టు లాంటి అనేక పథకాలను ప్రవేశపెట్టి సబ్బండ వర్గాలను ఆదుకున్న వ్యక్తి కేసీఆర్ అని మరొక్కసారి కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్ గెలిపించాలని అన్నారు. వినోద్ కుమార్ ని గెలిపిస్తే కేసీఆర్ గెలిపించినట్టే అని, కాంగ్రెస్ బీజేపీ నాయకుల మాయమాటలు విని ప్రజలు మోసపోవద్దని అన్నారు.కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ అందడం వల్ల ప్రజలు సంతోషంగా ఉన్నారని, మళ్ళీ కారు గుర్తుకు ఓటేసి మల్లో సారి వినోద్ కుమార్ ను పార్లమెంట్ అభ్యర్థిగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. కెసిఆర్ ఎక్కడికి వెళ్ళినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అబద్ధాల కాంగ్రెస్ మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. అభివృద్దే లక్ష్యంగా ముందుకు వస్తున్న వినోద్ కుమార్ ను గెలిపిస్తే కేసీఆర్ ను గెలిపిచ్చినట్టే అని ప్రజలు గుర్తుంచుకొని కారు గుర్తుకు ఓటెయ్యాలని కోరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తానని నేటి వరకు ఒక్క గ్యారెంటీ కూడా పూర్తిగా అమలు చేయని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు మరోసారి కాంగ్రెస్ పార్టీ వాగ్దానాలకు మోసపోకుండా టిఆర్ఎస్ ఓటు వేసి కెసిఆర్ ను గెలిపించాలని అన్నారు ఈ కార్యక్రమంలో, నాయకులు గంగం మహేష్, కంటే రెడ్డి, మాడిశెట్టి ఆనందం, మంచే రాజేశం, పుదరీ శ్రీనివాస్, దెయ్యాల నారాయణ, దయ్యాల పెద్దలు, ఉప్పులూటి గణేష్, గెస్ కంటి కొండయ్య, ఈర్ణం రాజేశం, సింగారపు రెడ్డి, కాదాస్ లక్ష్మణ్, ఎండి బాబా, బందెల ప్రదీప్, మేదరి గంగాధర్ బిఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు ఉపాధి కల్పన కాంగ్రెస్ పార్టీ ధ్యేయం



**రుద్రంగి మే 02 (జనం సాక్షి )**నిరుద్యోగులకు ఉపాధి కల్పినే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ నేతృత్వంలో భారత ప్రధానిగా రాహుల్ గాంధీని చేయడమే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల లక్ష్యం అని, కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి రాజేందర్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలన్నారు. రాజేందర్ గెలుపు కోసం, ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలనీ. రుద్రంగి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుకు మద్దతుగా గురువారం రోజున వాడవాడలా ప్రచారం నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... ఆది శ్రీనివాస్ ను ఎమ్మెల్యే గా ఏలాగైతే కష్టపడి గెలిపిచ్చుకున్నామో అదే విదంగా ఎంపీగా వెలిచాల రాజేందర్ రావు ను గెలిపించాలని కోరారు.బిజెపి అభ్యర్థి బండి సంజయ్, బిఆరెస్ అభ్యర్థి వినోద్ కుమార్,రుద్రంగి మండలానికి చేసిన అభివృద్ధి ఏమి లేదని అన్నారు. మూడున తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిరిసిల్లకు రానున్న నేపథ్యంలో ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి అట్టి సభను విజయవంతం చేయాలన్నారు. బిజెపి బిఆరెస్ పార్టీలు చెప్పే మాయ మాటలు నమ్మి ఓట్లు వేస్తే మోసపోతామని అన్నారు.ప్రజలకు అండగా ఉండే కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటెయ్యాలని కోరారు.ఎంపీగా రాజేందర్ రావు ను గెలిపిస్తే ఎమ్మెల్యే ఎంపీ నిధులతో మండలాన్ని అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి చేలకల తిరుపతి, మాజీ సర్పంచ్ తర్రే ప్రబలత మనోహర్, మండల ఉపాధ్యక్షుడు తర్రే మనోహర్, గ్రామ శాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి, నాయకులు గడ్డం శ్రీనివాస్, ఎర్రం గంగ నరసయ్య, గండి నారాయణ, ఇప్ప మహేష్, తర్రె ధర్నా మల్లేశం, వడ్ల నారాయణ, పూధరి మహిపాల్ , దెయ్యాల శ్రీనివాస్, అక్కెనపల్లి శ్రీనివాస్, కేసిరెడ్డి నర్సిరెడ్డి, పిడుగు లచ్చిరెడ్డి దుబ్బాక గంగాధర్, గుగ్గిల వెంకటేష్, గంధం మనోజ్ దాసరి గంగరాజం , దేవల దిలీప్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# చలో రామగుండం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడుపోతిపెద్ది కిషన్ రెడ్డి



ముత్తారం (జనంసాక్షి ) బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చలో రామగుండం కార్యక్రమానికి అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు మహిళ నాయకులు మహిళ కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీమండల అధ్యక్షుడు కిషన్ రెడ్డి మాట్లాడుతూ నేడు రామగుండం నియోజకవర్గంలో పెద్దపెల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ మద్దతుగా నిర్వహించే చలో రామగుండం కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పాల్గొనడం జరుగుతుందని వారితో పాటు పెద్దపల్లి జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరికంటి చందర్, జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యేదాసరి మనోహర్ రెడ్డి,చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ భూపాలపల్లి జడ్పీ చైర్మన్ జక్కు హర్షిని పాల్గొనడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని 13 తేదీ రోజున జరిగే ఎన్నికల్లో ప్రతిఒక్కరు తమవంతు కృషి చేయాలని అయన కోరారు.

# సంస్కృతి,సాంప్రదాయాలను యువత కాపాడడం అభినందనీయం



**మల్లాపూర్ మే 02(జనంసాక్షి)**తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను తెలంగాణ కళలను రేగుంట ఆల్ యూత్ అసోసియేషన&స్పోర్ట్స్ క్లబ్ యువత కాపాడటంలో ముందుండటం అభినందనీయమని జానపద గాయని మామిడి మౌనిక, సినీ రచయిత కవి గాయకులు %ాఎ% మల్లిక్ తేజ, సంగీత దర్శకులు రచయిత వేములవాడ మహిపాల్ అన్నారు..శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి జాతర సందర్భంగా రేగుంట ఆల్ యూత్ అసోసియేషన్&స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం రేగుంటలో నిర్వహించిన సాంస్కృతిక, ఆర్కెస్ట్రా,డ్యాన్స్ పాటల కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జానపద గాయకులు మామిడి మౌనిక, మల్లిక్ తేజ, మహిపాల్ లు పాల్గొని తమ ఆట పాటలతో ఉర్రుతలుగించి రేగుంట ప్రజలను అలరించారు..ఈ సందర్భంగా మల్లిక్ తేజ, మౌనిక లు మాట్లాడుతూ కుల మతలకు అతీతంగా ఆల్ యూత్ అసోసియేషన్&స్పోర్ట్స్ క్లబ్ ఏర్పడి యువత చెడు మార్గాల వైపు మళ్లకుండా క్రికెట్ పోటీలు నిర్వహించడం , గంజాయి లాంటి మహమ్మారీ వైపు యువత వెళ్లకుండా అవగాహనా కల్పించడం , యువత అంటే కేవలం ఆటలు మాత్రమే కాకుండా దురదృష్ట వసత్తు ఇంటి పెద్దదిక్కును కోల్పోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించడం ఆల్ యూత్ అసోసియేషన్ స్పోర్ట్స్ క్లబ్ సభ్యుల గొప్పతనం అని తెలిపారు.అనంతరం తమ డ్యాన్స్ లతో అలరించిన విద్యార్థిని విద్యార్థులకు ఆల్ యూత్ సభ్యులు జ్ఞాపికలను అందించారు .ఈకార్యక్రమంలోరేగుంట ఆల్ యూత్ అసోసియేషన్స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్,ఉపాధ్యక్షుడు ఏలేటి శేఖర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి వేములవాడ దేవరాజం క్యాషియార్ చెన్నూరి రమేష్ స్పోర్ట్స్ ఇంచార్జి నిమ్మల అశోక్ రెడ్డి కార్యదర్శి కుక్కుదూగు అశోక్ సంయుక్త కార్యదర్శి సిరికొండ మహిపాల్ ఆల్ యూత్ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

# కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ కో ఇన్చార్జిగా నియమితులైన కనమేని చక్రధర్ రెడ్డి



**ముస్తాబాద్ మే 2 ( జనం సాక్షి)** ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన కనమేని చక్రధర్ రెడ్డి, కరీం నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ కు ఇన్చార్జి గా నియమితులైన సందర్భంగా మాట్లాడుతూ నాకి పదవి బాధ్యతలు అప్పజెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్ దుదిల్ల శ్రీధర్ బాబు, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గం ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి కీ ధన్యవాదాలు తెలిపారు , కరీంనగర్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్రావును గెలిపించుకొని ఢిల్లీ పంపించే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని అన్నారు, బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో ప్రజలను మోసం చేసుకుంటూ అబద్ధాలు ఆడుతూ, కాలం వెలజేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలు ఇప్పుడు నమ్మే పరిస్థితి లేదు, ప్రజలు గమనిస్తున్నారు, దళితునికి మూడెకరాల భూమి అన్నాడు దళిత బంధువు అన్నాడు రుణమాఫీ అన్నాడు వాళ్ళ మట వారికే నమ్మకం లేకుండా పోయింది అన్నారు

# బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం



**మల్లాపూర్ మే 02(జనంసాక్షి** )మండలం సాతారం గ్రామంలో నిజామాబాద్ ఎంపీ గా బి ఆర్ ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ గారిని గెలిపించాలని కోరుతూ మండల ఉపాధ్యక్షుడు బొడ్డు రాజేష్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు బాజిరెడ్డి గెలుపు తో పార్ల మెంట్ లో తెలంగాణ గళం వినిపించి మన హక్కులు నిధులు కపడుకోగలుగుతం అని కారు గుర్తు కు ఓటు వేసి గెలిపించేసులని బొడ్డు రాజేష్ అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు చిన్న రాజాం,సోషల్ మీడియా కన్వీనర్ బడే బాలు,తాజమాజి ఉపాసర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, నాయకులు గోపి,ప్రవీణ్,రాజేష్ కుమార్,కిషన్, రాహుల్,తదితరులు పాల్గొన్నారు

# నేను సింగరేణి కార్మికుడినే మీ కష్టాలు తెలుసు

## ఎన్నికల ప్రచారంలో పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్



**రామగిరి, (జనంసాక్షి ) :** పార్ల మెంట్ ఎన్నికల ప్రచార ంలో భాగంగా మంథని నియో జకవర్గం రామగుండం రీజి యన్ -3 పరిధిలోని ఓసిపి-1, వర్క్ షాప్ లో జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ తో కలిసి పెద్దపల్లి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.. నేను మీ కార్మిక బిడ్డను 26 సంవత్సరాలు సింగరేణి కార్మికుడిగా పని చేసిన అనుభవం వుంది..కార్మికుల సమస్యలు తెలిసిన వ్యక్తిని.. కార్మికుల కష్టాలు తెలిసిన వాడిని.. గతం నేను కార్మికుడిగా పని చేసిన సమావేశంలో అనేక కార్మికుల సమ్మెలు, పోరాటాల్లో పనిచేసిన వ్యక్తిని..తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం స్థాపించిన నేను నైన్ ఇంక్లైన్ గ్యాస్ లీకేజీ చనిపోయిన కార్మికుల న్యాయం కోసం పోరాడిన వ్యక్తి అని కొప్పుల ఈశ్వర్ అన్నారు. రానున్న రోజుల్లో కార్మికుల ఇన్కమ్ టాక్స్ విషయంలో పార్లమెంట్ లో గళం విప్పుతా అని అన్నారు. కొప్పుల ఈశ్వర్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని జెడ్పీ చైర్మన్ పుట్ట మధు కార్మికులను కోరారు.

# ఆ రెండు పార్టీలకు సింగరేణి కార్మికుల ఓట్లు అడిగే నైతిక హక్కు లేదు గెట్ మీటింగ్ లో మంత్రి శ్రీధర్ బాబు

**రామగిరి, (జనంసాక్షి ) :** పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్, బిజేపి పార్టీలు సింగరేణి కార్మికులకు చేసింది ఏమీ లేదని వారికి సింగరేణి కార్మికుల ఓటు అడిగే నైతిక హక్కు లేదని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. పెద్ధపల్లి జిల్లా రామగిరి మండలం ఆర్జీ3 ఏరియా పరిధిలోని ఓసిపి- 2 బొగ్గు ఉపరితలగని గేట్ మీటింగ్ లో కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణతో కలసి పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు, ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఎన్నికల ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. సింగరేణి కార్మికుల సొంత ఇంటి కల నిజం చేస్తామని, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కార్మికుల ఇన్కమ్ టాక్స్ స్లాబ్ సవరిస్తామని హామీ ఇచ్చారు. సింగరేణి పారిశ్రామిక ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. గడ్డం వంశీకృష్ణ కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. యువకుడు పారిశ్రామికవేత్త అయిన వంశీకృష్ణ మన ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాడని వంశీకృష్ణకు మద్దతు తెలిపాలని మంత్రి శ్రీధర్ బాబు కార్మికులను కోరారు.



## పది ఫలితాల్లో అల్ఫోర్స్ విద్యార్థుల అద్వితీయమైన ప్రతిభ

## విద్యార్థులను అభినందించిన అధినేత నరేందర్ రెడ్డి




**సుల్తానాబాద్,మే 02(జనంసాక్షి) :** ప్రభుత్వం ప్రకటించిన పది ఫలితాల్లో ఆల్ఫోర్స్ విద్యార్థులు అద్వితీయమైన ప్రతిభను కనబరిచి మరోసారి చరిత్ర సృష్టించారని ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత రెడ్డి అన్నారు.గురువారం సుల్తానాబాద్ లోని పాఠశాల ఆవరణలో 10 జీపీఏ సాధించిన 12 మంది విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అధ్యాపకులచే నిత్య శిక్షణ ఇవ్వడంతో ఆల్ఫోర్స్ విద్యార్థులు చదువు తోపాటు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు.మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు ఉన్నతులైన అధ్యాపకులచే నాణ్యమైన విద్య బోధన చేస్తున్నామని దీంతో ఆల్ఫోర్స్ విద్యార్థులు ముందు వరుసలో ఉంటున్నారని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో సైతం కార్పొరేట్కు దీటుగా విద్యాబోధన చేయడంతో సుల్తానాబాద్ పట్టణంలో 12 మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించడం అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో మరింత నాణ్యమైన విద్యను అందించి విద్యార్థుల లక్ష్యాలకు అనుగుణంగా ఆల్ ఫోర్స్ ఎల్లప్పుడు ముందుంటుందన్నారు. 10 జిపిఏ సాధించిన ఏగోలపు కౌశిక్ ,వెంగళదాసు అన్విత ,గోపిడి కృతిక రెడ్డి ,ముత్యాల పూజా శ్రీ ,కుంచాల రిషిక ,పడాల హర్షిత ,మట్ట శ్రీజ రెడ్డి ,గొడుగుల శ్రీహిత ,పూరెల్ల నిహాల్ ,తేజ్ ,మేకల కృష్ణకుమారి ,దాసరి దివ్య ,చరణ్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపకు బృందం తదితరులు ఉన్నారు.

# గెలుపు బాటలో గడ్డం వంశీకృష్ణ



**సుల్తానాబాద్,మే 02(జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కాక మనవడు చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి తనయుడు పెద్దపల్లి పార్లమెంట్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గెలుపు బాటలో దూసుకుపోతున్నాడు. గతంలో తాత కాక వెంకటస్వామి నియోజకవర్గ కావడంతో గెలుపు సునాయాసం కానుంది. వివేక్ వెంకటస్వామి పార్లమెంట్ సభ్యునిగా పెద్దపల్లి పార్లమెంటును అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే కాకుండా, విశాఖ చారిటబుల్ ట్రస్టు ద్వారా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేసి ఆదర్శంగా నిలిచారు. కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి కాక వారసునిగా గడ్డం వంశీకృష్ణను ఎంపిక చేయడం పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉండడం, బలమైన ఎమ్మెల్యేలు ఉండడంతో గడ్డం వంశీకృష్ణ భారీ మెజార్టీతో గెలుపొందుతారని ఊహాగానాలు ముందుగానే వెలువడ్డాయి.గడ్డం వంశీకృష్ణ యువనేతగా ముందుకు రావడంతో పార్లమెంట్ పరిధిలోని యువత సమ భవిష్యత్ నాయకుడిగా ఉత్సాహంగా గడ్డం వంశి కృష్ణ విజయానికి కృషి చేస్తున్నారు.ఏది ఏమైనా పెద్దపల్లి పార్లమెంటులో కాంగ్రెస్ జెండా ఎగురుడం ఖాయమని పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

## సుల్తానాబాద్ ఎలక్ట్రాన్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



**సుల్తానాబాద్,మే 02(జనంసాక్షి) :** సుల్తానాబాద్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన అధ్యక్షులుగా టీ.కే రమేష్,ప్రధాన కార్యదర్శి గా తోట్ల తిరుపతి ఉపాధ్యక్షులు గా ముంజ శ్రీనివాస్ కత్తెర్ల చందర్ కార్యదర్శి గా కూర్మ అరుణ్ దీక్షిత్ కోశాధికారి గా ఏల్లె శివ కుమార్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు.ఈ సందర్భంగా రమేష్, తిరుపతి ఎన్నిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## కొప్పుల ఈశ్వర్ ను గెలిపించాలని ఈజిఎస్ కూలీల వద్ద ప్రచారం



**సుల్తానాబాద్,మే 02(జనంసాక్షి) :** బిఆర్ఎస్ పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని గురువారం బి ఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు ఆధ్వర్యంలో మండలంలోని కనుకుల, అల్లిపూర్ గ్రామాలలో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి కొప్పుల ఈశ్వర్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా 10 సంవత్సరాలుగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని, అన్ని వర్గాల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఆదర్శంగా నిలిచారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చక ప్రజలను ఇబ్బందుల పాలు చేసిందని ఆరోపించారు. బి ఆర్ఎస్ పార్టీతోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని పొన్నమనేని బాలాజీ రావు ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ మండల కన్వీనర్ బోయిని రాజ మల్లయ్య, బి ఆర్ఎస్ జిల్లా నాయకులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్, నిశాంత్ రెడ్డి, మైలారం నారాయణ, కర్రె కుమార్, కాంపల్లి రాజు, వెంకటేష్, మల్లారెడ్డి, వంశి, సది తో పాటు తదితరులు పాల్గొన్నారు.మున్సిపల్ గుడి మిట్ట పల్లిలో బిఆర్ఎస్ నేతల ప్రచారం : మున్సిపల్ పరిధిలోని గుడి మిట్టపల్లిలో బి ఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తిప్పారపు దయాకర్, కనవే న సతీష్, సూర శ్యామ్, గొట్టం మహేష్, అనుమాల బాపూరావు తదితరులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చక మోసం చేసిందని విమర్శించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తోట వెంకటేష్, గందె మల్లి కారు జ్జన్, కృష్ణంరాజు, రాకేష్, సంజీవ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీతోనే సుస్థిర పాలన

## బీజేపీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్



**కమాన్ పూర్, (జనంసాక్షి) :**భారతీయ జనతా పార్టీ తోనే దేశ సమగ్రత, సుస్థిర పరిపాలన సాధమవుతుందని పెద్దపల్లి బీజేపీ ఎంపీ అభ్యర్థి గోమాషా శ్రీనివాస్ అన్నారు. కమాన్ పూర్ మండల కేంద్రంలో గురువారం బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో రోడ్డు షో నిర్వహించారు. కమాన్ పూర్ ఎస్. బీ ఐ బ్యాంక్ నుండి ప్రారంభమైన రోడ్డు షో లో భాగంగా ప్రజలకు అభివాదం చేస్తూ.. చేతులు కలుపుతూ.. బీజేపీ పార్టీ కమలం గుర్తుకే వేయాలని కోరారు. ఈ సందర్బంగా ప్రజలను ఉద్దేశిస్తూ మాట్లాడారు.మళ్ళీ ఈ సారీ కేంద్రంలో ఎన్. డి. ఏ కూటమి 400 సీట్లు సాధించి కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రావడం మూడోసారిగా నరేంద్ర మోడీ దేశ ప్రధామంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం తద్యమన్నారు. అనంతరం కమాన్ పూర్ ఎస్. భి. ఐ బ్యాంక్ వద్ద ఛత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంబలి కేంద్రాన్ని సందర్శించి ప్రజలకు అంబలి పంపిణి చేశారు. ఈ సందర్బంగా వేసవిలో ప్రతి సంవత్సరం అంబలి కేంద్రం నిర్వహించడం అభినందనీయమని, శివాజీ యువసేన సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, నాయకులు చల్ల నారాయణ రెడ్డి, మండల అధ్యక్షులు జంగపెల్లి అజయ్, సీనియర్ నాయకులు మచ్చ గిరి రాము, మట్ట శంకర్, మల్లారపు అరుణ్ కుమార్, బర్ల సదయ్య లతో పాటు పెద్ద సంఖ్యలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థిని అభినందించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



**రామగిరి, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య ప్రస్తుత ఎంపీటీసీ తీగల స్వప్న ద్వితీయ పుత్రిక తీగల శ్రీ తన్వి ముదిరాజ్ ఇటీవల వెలువడినటువంటి పదవ తరగతి ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 9.7 జిపిఏ సాధించి పట్టణ టాపర్ గా నిలిచి నందుకు మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అభినందించారు. ఇంకా ఎన్నో ఉన్నతమైన శిఖరాలు అధిరోహించాలని తెలియజేశారు.

## టిఆర్ఎస్ నాయకుడికి పరామర్శ



**రామగిరి, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బేగంపేట గ్రామ మాజీ సర్పంచ్ భర్త శంకర్ గౌడ్ పై కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిని భీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, పెద్ద పల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ తీవ్రంగా ఖండించారు. గురువారం దాడిలో గాయపడ్డ శంకర్ గౌడ్ ను వారు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే దాడి ఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకొని కాంగ్రెస్ నాయకులు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఆల్ ఫోర్స్ నరేంద్ర టెన్త్ లో వంద శాతం ఉతీర్ణత

**ఆర్మూర్, మే 2 ( జనం సాక్షి):**పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఆర్మూర్ పట్టణంలో ఆల్ ఫోర్స్ నరేంద్ర పాఠశాలకు చెందిన విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణతను సాధించడంతో అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అభినందించారు.ఇందులో ఒకరు 10 జిపిఏ,ఐదుగురు 9.8జిపిఏ,ఒక్కరు 9.7 జిపిఏ మిగతా విద్యార్థులు 9జిపిఏ పైగా సాధించారన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ప్రత్యేక శ్రద్ధ, ఉపాధ్యాయుల నిరంతర కృషి, తల్లిదండ్రుల సహకారంతో ఉత్తమ ఫలితాలు సాధ్యమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.